# TS SC STUDY CIRCLE: MAHABUBNAGAR DIST.BRANCH

## MOCK TEST- 9

**Name:** **Date: 06.08.2023**
**Roll Number:** **Max. Marks: 100**

1. ఈ క్రింది వానిలో సరికాని ప్రకటనను గుర్తించండి?

1) చిత్తడి నేలల (Wetlands) పరిరక్షణ కోసం ఇరాన్ దేశంలోని రామసర్ అనే పట్టణంలో ప్రపంచదేశాల మధ్య రాంసర్ ఒప్పందం పేరుతో అంతర్జాతీయ పర్యావరణ ఒప్పందం కుదిరింది.

2) రామసర్ ఒప్పందం కుదిరిన సంవత్సరం : 1972 ఫిబ్రవరి 2 3) ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం: ఫిబ్రవరి 2

4) ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యంలో మొట్టమొదటి ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని 2022 ఫిబ్రవరి 2న నిర్వహించారు.

2).2022 లో మొట్టమొదటి అంతర్జాతీయ మహిళ న్యాయమూర్తుల దినోత్సవాన్ని ఐక్య రాజ్య సమితి ఈ క్రింది ఏ రోజు నిర్వహించింది?

1) మార్చి 15 2) మార్చి 3) మార్చి 12 4) మార్చి 14

3). అంతర్జాతీయ మహిళ న్యాయమూర్తుల దినోత్సవ ముసాయిదాను రూపొందించిన దేశం?

1) న్యూజిలాండ్ 2) ఖతార్ 3) స్వీడన్ 4) ఇండియా

4). ప్రస్తుతం భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో గల మహిళన్యాయమూర్తుల సంఖ్య?

1) 5 2) 4 3) 2 4) 3

5), ఐక్య రాజ్య సమితి ఈ క్రింది ఏ రోజును 2023 నుండి అంతర్జాతీయ ఇస్లామోఫోబియా పోరాట దినోత్సవంగా నిర్వహించనుంది?

1) మార్చి 15 2)మార్చి 10 3) మార్చి 12 4) మార్చి 14

6). ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం.....?

1) మార్చి 16 2) మార్చి 10 3) మార్చి 12 4) మార్చి 14

7). ప్రణాళిక సంఘాన్ని స్థాపించిన రోజు.... ?

1) 1950 మార్చి 20 2) 1951 మార్చి 15 3) 1951 మార్చి 20 4) 1950 మార్చి 15

8). 2022 లో మొట్టమొదటి అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవంగా ఐక్య రాజ్య సమితి ఈ క్రింది ఏ రోజు నిర్వహించింది?

1) మార్చి 10 2)మే 12 3) అక్టోబర్ 7 4) మార్చి 15

9). అంతర్జాతీయ నర్సుల దినోత్సవం....?

1) మార్చి 10 2) మే 12 3) అక్టోబర్ 7 4) మార్చి 15

10). 2021 లో మొట్టమొదటి ప్రపంచ పత్తి దినోత్సవాన్ని ఐక్య రాజ్య సమితి ఈ క్రింది ఏ రోజు నిర్వహించింది?

1) మార్చి 10 2) మే 12 3) అక్టోబర్ 7 4) మార్చి 15

11). ఈ క్రింది వానిలో సరికాని ప్రకటనను గుర్తించండి?

1) గిరిజన స్వాతంత్ర్య పోరాటయోధుడు భగవాన్ బిర్సా ముండా బిరుదు : ధర్తీ ఆబా

2) 19వ శతాబ్దంలో (1899-1900) ఛోటా నాగ్పూర్ పీఠభూమి ప్రాంతంలో భగవాన్ బిర్సా ముండా నాయకత్వంలో ఉల్గులాన్ పేరుతో చేసిన గిరిజన పోరాటం ముండా తిరుగుబాటు మరియు ది గ్రేట్ ట్యుమల్ట్ గా ప్రసిద్ధిగాంచింది.

3) బిర్సా ముండా విమానశ్రయం ఛత్తీస్గఢ్ లోని రాయ్పూర్లో కలదు.

4) జార్ఖండ్ రాజధాని రాంచీలో గల ఓల్డ్ సెంట్రల్ జైలు కాంప్లెక్స్లో నిర్మించిన భగవాన్ బిర్సా ముండా మెమోరియల్ పార్క్ కమ్ ఫ్రీడమ్ ఫైటర్ మ్యూజియంను భారత ప్రధాని నరేంద్ర మోడీ 2021 నవంబర్ 15 న ప్రారంభించారు.

12) ఈ క్రింది ఏ రాష్ట్ర ప్రభుత్వం 2022 నుండి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) ని సమతా దివస్ గా నిర్వహిస్తుంది?

1) పంజాబ్ 2) తమిళనాడు 3)ఉత్తరప్రదేశ్ 4) పశ్చిమ బెంగాల్

13) ఈ క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి?

1) సెప్టెంబర్ 15 : జాతీయ ఇంజనీర్స్ దినోత్సవం (సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి)

2) అక్టోబర్ 15 : ప్రపంచ విద్యార్థుల దినోత్సవం (డా||. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి)

3) నవంబర్ 15 : జనాజాతీయ గౌరవ్ దివస్ (భగవాన్ బిర్సా ముండా జయంతి)

4) డిసెంబర్ 15 : సమతా దివస్ (బాబు జగ్జీవన్ రాం జయంతి)

14) తొలి తరం స్వాతంత్ర్య పోరాటయోధులలో ఒకరైన భగవాన్ బిర్సా ముండా జయంతిని 2021 నుండి భారత ప్రభుత్వం జనాజాతీయ గౌరవ్ దివస్ (గిరిజన / ఆదివాసీ గౌరవ దినోత్సవం) గా నిర్వహిస్తుంది. అయితే,బిర్సా ముండా 1875 లో జార్ఖండ్లోని ఉలిహాతు గ్రామంలో ఈ క్రింది ఏ రోజు జన్మించారు?

1) నవంబర్ 15 2) సెప్టెంబర్ 15 3) అక్టోబర్ 16 4) డిసెంబర్ 15

15) ఈ క్రింది వారిలో ఎవరి జయంతిని 2021 నుండి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తుంది?

1) బాబు జగ్జీవన్ రావ్ 2) పెరియార్ (ఈ.వి. రామస్వామి నాయకర్ )

3) డా॥ బి.ఆర్. అంబేద్కర్ 4) మహాత్మ జ్యోతిరావు పూలే

16). భారతదేశం TCAS (టీకాస్) పేరుతో స్వదేశీ పరిజ్ఞానంతో ఆటోమెటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ను అభివృద్ధి చేసింది. అయితే, టీకాస్ పూర్తిపేరు...?

1) Train Collision Avoidance System 2) Train Collision Avoidance Signal

3) Train Collision Abolition System 4) Train Collision Abolition Signal

17). భారతదేశం TCAS (టీకాస్) పేరుతో అభివృద్ధి చేసిన ఆటోమెటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ మారు పేరు?

1)సురక్ష 2)కర్ణ 3)రక్షక్ 4)కవచ్

18). టీకాస్ను అభివృద్ధి చేసిన Research Designs and Standards Organization (RDSO) అనే పరిశోధన సంస్థఎక్కడ కలదు?

1)లక్నో 2) గ్వాలియర్ 3) నాగ్పూర్ 4)లుథియానా

19). 2022-23 కేంద్ర బడ్జెట్లో అధికారికంగా చేసిన ప్రకటన ప్రకారం, దేశవ్యాప్తంగా తొలి దశలో టీకాను ప్రవేశపెట్టనున్న రైల్వే నెట్వర్క్ పరిధి.....?

1) 5,000కి.మీ. 2) 1,000 కి.మీ. 3) 2,000 కి.మీ 4) 4,000 కి.మీ.

20). దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఈ క్రింది ఏ రోజు తెలంగాణ రాష్ట్రంలోని గుల్లగూడ రైల్వే స్టేషన్ (లింగంపల్లి)- చిట్టిగిద్ద రైల్వే స్టేషన్ (వికారాబాద్) మార్గంలో విజయవంతంగా టీకాస్ ట్రయల్ ని నిర్వహించారు?

1) 2022 ఏప్రిల్ 4 2) 2022 మార్చి 2 3) 2022 ఏప్రిల్ 2 4) 2022 మార్చి 4

21)యునెస్కో డైరెక్టర్ జనరల్ గా వరుసగా 2వ సారి 2021 నవంబర్ 15న పదవీ భాధ్యతలు స్వీకరించిన అజౌలె ఏ దేశస్తురాలు?

1)అమెరికా 2)చైనా 3)బ్రిటన్ 4)ఫ్రాన్స్

22).యునెస్కోప్రపంచ పుస్తక రాజధానికి సంబంధించి ఈ క్రింది వారిలో సరికాని జతను గుర్తించండి?

1)2020:ఏథెన్స్ –గ్రీస్ 2) 2021:టబిలిసి –జార్జియా 3)2022:గ్వదల హర –మెక్సికో 4)2023;అక్రా –ఘనా

23).పక్షులకు ప్రసిద్ధిగాంచిన ఘనా / భరత్ పూర్ / కీ దేవి జాతీయ పార్కు ఏ రాష్ట్రంలో కలదు?

1) ఒడిశా 2) రాజస్థాన్ 3) గుజరాత్ 4) మధ్యప్రదేశ్

24).యునెస్కో ప్రతి సంవత్సరం ప్రపంచ పుస్తక మరియు కాపీరైట్ దినోత్సవంగా ఈ క్రింది ఏ రోజు నిర్వహిస్తుంది?

1) ఏప్రిల్ 24 2) ఏప్రిల్ 21 3) ఏప్రిల్ 25 4) ఏప్రిల్ 23

25). ఈ క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి?

1) ఏప్రిల్ 21 : సివిల్ సర్వీసెస్ దినోత్సవం. 2) ఏప్రిల్ 22: అంతర్జాతీయ ధరిత్రీ (మదర్ ఎర్త్) దినోత్సవం

3) ఏప్రిల్ 23: ప్రపంచ మలేరియా దినోత్సవం 4) ఏప్రిల్ 24: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం.

26). ఈ క్రింది వానిలో సరికాని జతను గుర్తించండి?

1) ఏప్రిల్ 25 : ప్రపంచ మలేరియా దినోత్సవం.

2) ఏప్రిల్ 26: ప్రపంచ మేధోసంపత్తి హక్కుల దినోత్సవం (World Intellectual Property Day)

3) ఏప్రిల్ 27: TRS పార్టీ వ్యవస్థాపక దినోత్సవం (2021)

4) ఏప్రిల్ 28: ప్రపంచ మధుమేహ దినోత్సవం

27). ఈ క్రింది వానిలో సరికాని ప్రకటనను గుర్తించండి?

1) యునెస్కోతో కలిసి ఇంటర్నేషనల్ యూనియస్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ (UIA) అనే సంస్థ ప్రతీ 3 సం॥లకొకసారి వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ సదస్సును నిర్వహిస్తుంది.

2) వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ సదస్సును ఏ నగరంలో అయితే నిర్వహిస్తారో అదే నగరాన్ని వరల్డ్ క్యాపిటల్ ఆఫ్ ఆర్కిటెక్చర్గా యునెస్కో అనే సంస్థ ప్రకటిస్తుంది.

3) వరల్డ్ క్యాపిటల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ - 2020: రియో డి జనిరో (బ్రెజిల్)

4) ప్రపంచ నగరాల దినోత్సవం : అక్టోబర్ 21

28). లాగూన్లు ఏర్పడడానికి ప్రధానమైన కారకాలు ఏమిటి?

1) తీరం వెంబడి సింధు శాఖ (gulf) ఏర్పడి వుండటం. 2) తీరం వెంబడి చీలికలు (Creeks) ఏర్పడి వుండటం.

3) తక్కువ విస్తీర్ణంలో వున్న తీర మైదానం. 4) పైవన్నీ.

29). క్రింది వాటిని పరిశీలించండి.

ప్రతిపాదన(A) : తూర్పుతీరమైదానము ఎక్కువగా డెల్టాలును కలిగి వుంది.

కారణం (R) : తూర్పుతీర మైదానములోపెద్ద నదులు నెమ్మదిగా ప్రవహించిచడం వల్ల డెల్టా(Delta) ఏర్పడ్డాయి.

సరైనసమాధానాలు గుర్తించండి.

1. (A) సరైనది (R) సరైనదికాదు 2. (A) మరియు (R) రెండుసరైనవి

3. (A) మరియు (R) రెండుసరైనవికాదు 4. (A) మరియు (R) రెండూ సరైనవి (A)కి (R) సరైనవివరణ

30). క్రింది వాటిలో సరైన దానిని గుర్తించండి.

1. కెనరా తీరం ఎస్తురీస్ (estuaries) కలిగిఉంది. 2. తూర్పు తీరం చీలికలు కలిగి వుండటంవల్ల సహజ ఓడరేవులు ఏర్పడి ఉన్నాయి.

3. మలబార్తీరం తక్కువ విస్తీర్ణంలో వుంది 4. గోదావరీ నది హంసల దీవి వద్ద ఏడుపాయలుగా చీలి సముద్రంలో కలుస్తుంది.

31). సరికాని దానిని గుర్తించండి.

1. కోకో ఛానల్ అండ మాస్ దీవులకు మరియు మయన్మార్మధ్య విస్తరించి ఉన్నది

2. 10° జలసంధి అండమాస్ మరియు నికోబార్ దీవుల మధ్య వుంది.

3. 9° జలసంధి లక్షదీవులను మరియు మాల్దీవులను వేరుచేస్తుంది.

4. డంకన్ కనుమ దక్షిణఅండమాస్ మరియు లిటిల్ అండమాస్ దీవులను వేరుచేస్తుంది.

32) క్రింద ఇచ్చిన వాటిలో పొడవైన తీర రేఖ గల రాష్ట్రం ఏది?

1. ఒడిషా. 2. కేరళ 3. పశ్చిమబెంగాల్ 4. పైవేవి కాదు



TSSCMBNR

33). క్రిందివాటిని పరిశీలించండి.

1 ప్రతిపాదన (A) : ఇండియా ప్రాదేశిక జలాలు 12 నాటికల్మైళ్ల దూరం వరకు విస్తరించి ఉన్నాయి.

కారణం (R) : ఇండియా ప్రాదేశిక జలాల్లోకి విదేశీ నౌకలు ప్రవేశించడానికి ముందస్తు అనుమతి అవసరంలేదు.

1.(A)మరియు (R) సరైనవి, (A) కి (R) సరైన వివరణ 2.(A) మరియు (R) సరైనవి, కానీ (A) కి (R) సరైనవివరణ కాదు.

3.(A) సరైనది(R) కాదు. 4.(A) కాదు (R) సరైనది.

34) సరైన వాక్యాన్ని గుర్తించండి.

1 ఉత్తర అండమాన్కు ఈశాన్య దిశలో నార్కొండం అనేక్రియా శీల అగ్ని పర్వతం (active volcano)వుంది.

2 నేతాజీ సుభాష్ చంద్రబోస్ దీవి అండమాస్ & నికోబార్దీవుల్లో అతిచిన్నదీవి.

3.అండమాన్మరియు నికోబార్ దీవుల్లో ఉత్తర చివరిదీవి ఇందిరాపాయింట్

4.ఉమ నందా దీవి భారతదేశంలో అతి చిన్ననది ఆధారదీవి.

35) క్రిందివాటిని పరిశీలించండి

A. భారతదేశంలో హిమాలయ నదులు 70% ప్రవాహాన్ని కలిగిఉన్నాయి.

B. హిమాలయ నదులు అత్యదిక విద్యుత్ ఉత్పత్తికి అనుకూలంగా ఉన్నాయి.

C. సింధూనది జలాల ఒప్పందం ప్రకారం రెండూ దేశాలు తమకు చెందని నదుల నుండి 20% జలాలు ఉపయోగించుకోవచ్చు.

D. బ్రహ్మపుత్ర నదిమీద 2 వజాతీయ జల రవాణ మార్గాన్ని (NW –2 ) ఏర్పాటు చేశారు.

సరైన సమాధానాలు గుర్తించండి.

1 A & C. 2 A& D 3 B & D 4 A,B & D

36) సరి కాని జతను గుర్తించండి.

1 గురు గోవింద్ సాగర్ – భాక్రనంగల్ ప్రాజెక్ట్

2 గోబింద్ వల్లభ పంత్ సాగర్–రిహాండ్ ప్రాజెక్ట్

3 రంజిత్ సాగర్ ప్రాజెక్ట్ – ఢిల్లీ నగరానికి త్రాగునీరు అందించే ప్రాజెక్ట్

4. నాత్ప జాక్రి జలవిద్యుత్ కేంద్రం – సట్లేజ్

37) క్రిందివాటిలో సరైన వాటినిపరిశీలించండి.

1 కిలిమంజారో టాంజానియాలో వున్న నిద్రాన అగ్నిపర్వతం.

2 ఫ్యుజియామా అగ్నిపర్వతం జపాన్లో వున్న క్రియాశీల అగ్నిపర్వతం.

3 పసిఫిక్ మహాసముద్రంను Ring Of fire అంటారు.

4 పైవన్నీ.

38) డిల్లీ సుల్తానుల వంశ క్రమానుసారం గుర్తించండి

1.ఖిల్జీ 2.బానిస 3.సయ్యద్ 4.లోడీ 5.తుగ్లక్

1.1,2,3,4,5 2.1,3,2,4,5 3.2,1,5,3,4 4.2,1,3,4,5

39) డిల్లీ సుల్తానులలో ఎక్కువ కాలం పరిపాలించిన వారిలో కాల క్రమం (ఎక్కువ నుండి తక్కువ కు)

1.ఖిల్జీ 2.బానిస 3.సయ్యద్ 4.లోడీ 5.తుగ్లక్

1.5,4,2,3,1 2.4,5,3,2,1 3.5,4,3,2,1 4.4,5,1,2,3

40) బానిస వంశం లో క్రింది రాజుల వరుస క్రమం ను ఎంచుకోండి (కాల క్రమం ప్రకారం)

1.ఇల్ టూట్ మిష్ 2.ఆరాం షా 3.కుతుబుద్దీన్ ఐబక్ 4.రజియా సుల్తానా

1.1,2,3,4 2.2,1,3,4 3.3,2,1,4 4.3,1,2,4

41) డిల్లీ సుల్తానులకు సంబంధించి క్రింది వానిలో సరి ఐనది/ ఐనవి ఏది/ఏవి

1. ఇల్ టూట్ మిష్ ఇక్తా పద్ధతిని ప్రవేశ పెట్టెను. 2.భటిండా పాలకుడు రజియా సుల్తానా పై తిరుగుబాటు చేసారు

3.బానిస వంశం లో బాల్బన్ అగ్ర గన్యుడు 4.వీరి కాలం లో మియో లు దారి దోపిడీ దొంగలు

1.1,2,3 2.1,4 మాత్రమే 3.1,2,3,4 4.2,3 మాత్రమే

42) క్రింది వాటిని జత పరుచుము

1.కుతుబుద్దీన్ ఐబక్ a.1206

2.ఇల్ టూట్ మిష్ b.1211

3. రజియా సుల్తానా c.1265

4. బాల్బన్ d.1236

1.1-a,2-b,3-c,4-d 2. 1-a,2-c,3-b,4-d 3. 1-a,2-b,3-d,4-c 4. 1-d,2-b,3-c,4-a

43) డిల్లీ సుల్తానుల బిరుదులకు/పేర్కొన్న ప్రకారం సంబంధించి క్రింది వాటిలో సరి కానిది

1. కుతుబుద్దీన్ ఐబక్ – లాక్ భక్ష్ 2. ఇల్ టూట్ మిష్ – సమాధుల పితామహుడు

3. బాల్బన్ – ఉల్గు ఖాన్ 4.కైకు బాద్ – గ్లియాజుద్దీన్

44) క్రింది వాటిలో సరి కానిది

1. ఇక్తా అధిపతి ని ముక్తీ అని అందురు 2.సిజ్ దా అనగా వందనం

3.నౌరోజ్ పండగను బాల్బన్ ప్రవేశ పెట్టెను 4.రజియా 1236 లో సింహా సనాన్ని అధిష్టించెను.

45) క్రింది వాటిని పరిశీలించుము. మరియు సరైన వాక్యాలను ఎంచుకొనుము.

1. బానిస వంశం లో మొదటి వాడు కుతుబుద్దీన్ ఐబక్, చివరి వారు కైకు బాద్.

2. బానిస వంశం కు మరొక పేరు మమ్లూక్.

1.1 మాత్రమే 2.2 మాత్రమే 3.1,2 4. రెండూ సరి కావు

46) ఖిల్జీ వంశం లో దయా గుణం గల రాజుగా పిలవబడ్డ వారు

1. అల్లావుద్దీన్ ఖిల్జీ 2.జలాలుద్దీన్ ఖిల్జీ 3.ముభారాక్ షా 4.పై అందరూ

47) అల్లావుద్దీన్ ఖిల్జీ కొన్ని ప్రాంతాలపై జరిపిన దండ యాత్రలకు సంబంధించి సరి కానిది

1. 1299 లో గుజరాత్ పై 2.1308 లో మార్వార్ పై 3.1305 లో మాల్వా పై 4. 1310 లో జాలోర్ పై

48) ఖిల్జీ వంశం లో ఎవరి అసలు పేరు అలీ గుర్షాప్

1. అల్లావుద్దీన్ ఖిల్జీ 2.జలాలుద్దీన్ ఖిల్జీ 3.ముభారాక్ షా 4.మాలిక్ కాఫర్

49) క్రింది వాటిలో సరి ఐన జతలను ఎంచుకొనుము

1.అల్లావుద్దీన్ ఖిల్జీ – సికిందర్ – ఇ- సని

2.జలాలుద్దీన్ ఖిల్జీ – దయా గుణం గల రాజు

3.కుతుబుద్దీన్ ముభారక్ షా – తనకు తానె ఖలీఫా

1.1,2,3 2.1,2 మాత్రమే 3.2,3 మాత్రమే 4.1,3 మాత్రమే

50) క్రింది వాటిని పరిశీలించి సరైన సమాధానాలను ఎంచుకొనుము

1. డిల్లీ సుల్తనులలో అత్యంత గొప్పవాడు అల్లావుద్దీన్ ఖిల్జీ

2. అల్లావుద్దీన్ ఖిల్జీ, తన సేనాని మాలిక్ కాఫర్ దక్షిణ భారత్ పై దండెత్తమని చెప్పెను.

3. ఖిల్జీల కాలం లో సైనికుని 234 టంకాలు

1.1,2,3 సరైనవి 2.1,2 మాత్రమే 3.2 మాత్రమే 4.1,3 మాత్రమే

51) Helper of Faith అనే బిరుదు ఎవరికీ కలదు

1. అల్లావుద్దీన్ ఖిల్జీ 2.జలాలుద్దీన్ ఖిల్జీ 3.నసీరుద్దిన్ ఖుశ్రు షా 4. కుతుబుద్దీన్ ముభారక్

52) ఖిల్జీ ల పరిపాలన విధానం ప్రకారం క్రింది వాటిలో సరి ఐనది/ ఐనవి ?

1.రాజ నిరంకుశత్వానికి అడ్డుగా తయారైన ప్రభు వర్గమే అల్లర్లకు, తిరుగు బాటుకు కారణమనే భావం తో వారి పై కటినమైన 4 నిభందనలు ప్రవేశ పెట్టాడని జియా ఉద్దీన్ బరౌనీ పేర్కొన్నాడు.

2. ప్రభు వర్గం అనుభవిస్తున్న భవనాలు, ఇనాములు, వారసత్వ హక్కులు రద్దయ్యాయి.

3. మత్తు పదార్థాలు నిషేదించారు.

1.1,2 సరైనవి 2.1,3 సరైనవి 3.1,2,3 సరైనవి 4.1 మాత్రమే సరైనది

53) తుగ్లక్ వంశానికి సంబంధించి సరి కానిది

1. వీరు తురుష్కులలో కరౌనా తెగకు చెందిన వారు 2.1320 లో తుగ్లక్ వంశం మొదలైంది

3.మహమ్మద్ బిన్ తుగ్లక్ అసలు పేరు ఘాజీ మాలిక్ 4.తుగ్లక్ వంశం లో మహమ్మద్ బిన్ తుగ్లక్ బహు భాషా కోవిదుడు

54) క్రింది వాటిలో సరి కాని జత (చక్రవరి – బిరుదు )

1. మహమ్మద్ బిన్ తుగ్లక్ – నాణేల ముద్రణా యువరాజు 2.ఘియాజుద్దీన్ తుగ్లక్ – మాలిక్ – ఇ – ఘాజీ

3. ఫిరోజ్ షా తుగ్లక్ – నాయబ్ – ఇ – అమీర్ ఉల్ ఫిరోజ్ 4. మహమ్మద్ బిన్ తుగ్లక్ – జునా ఖాన్

55) క్రింది వాటిలో సరి కాని వాటిని గుర్తించండి

1. మహమ్మద్ బిన్ తుగ్లక్ ఖలీఫా కు నజరానాలు చెల్లించారు.

2. ఘియాజుద్దీన్ తుగ్లక్ డిల్లీ కి సమీపం లో తుగ్లకా బాద్ ను నిర్మించెను.

3.ఫిరోజ్ షా తుగ్లక్ క్రూరమైన హింసలను అమలు పరిచాడు.

1.1,2 2.1,3 3.1 మాత్రమే 4.3 మాత్రమే

56) క్రింది వాటిలో సరి ఐనవి ఏవి

1. మహమ్మద్ బిన్ తుగ్లక్ ఆదాలి అనే వెండి నాణేమును చలామణి లోకి తెచ్చెను.

2. మహమ్మద్ బిన్ తుగ్లక్ రాజధానిని డిల్లీ నుండి దేవగిరి కి మార్చెను.

3. ఘియాజుద్దీన్ తుగ్లక్ తపాల పద్దతిని గుర్రాల ద్వారా చేరవేసెను.

4. మహమ్మద్ బిన్ తుగ్లక్ డిల్లీ లో యమునా అనే పట్టణాన్ని నిర్మించెను.

1.1,2,3 2.1,3,4 3.2,4 4.1,2,3,4

57) తుగ్లక్ ల కాలం లో జరిగిన సంస్కరణల ప్రకారం సరి కానిది ఏది

1. సేరి కల్చర్ ను ప్రవేశ పెట్టెను. 2.తక్కావి రుణాలను రద్దు చేసెను.

3.క్రూరమైన శిక్షలను రద్దు చేసెను 4. నీటి పారుదల పన్నును రద్దు చేసెను.

58) "మహమ్మద్ బిన్ తుగ్లక్" ఒక సృష్టి వైపరీత్యం అని అన్నది ఎవరు

1. లేన్ పూల్ 2. బరౌనీ 3.ఇబన్ బటూటా 4.ఈశ్వరీ ప్రసాద్

59) జిజియా పన్నును మొట్ట మొదటి గ విధించిన డిల్లీ సుల్తాన్

1. అల్లావుద్దీన్ ఖిల్జీ 2. ఘియాజుద్దీన్ తుగ్లక్ 3. మహమ్మద్ బిన్ తుగ్లక్ 4. ఫిరోజ్ షా తుగ్లక్

60) ఫిరోజ్ షా తుగ్లక్ కాలం లో నీటి పారుదల కోసం తవ్వించిన నాలుగు కాలువలలో లేనిది

1. జమునా నది నుండి ఫిరోజా బాద్ వరకు 2.సట్లెజ్ నది నుండి ఘగ్గర్ వరకు

3.మాండవ నది నుండి హిస్సార్ వరకు 4.యమునా నది నుండి గుర్ గావ్ వరకు

61) గంగా నది ఉపనది కానిది క్రింది వాటిలో ఏది ? సరైన సమాధానాలు గుర్తించండి.

A. గోమతి B. దామోదర్. C. చంబల్ D. కిషన్ గంగా

1 A మాత్రమే. 2 B & D 3 A & C. 4 C & D

62) క్రింద ఇచ్చిన జలపాతాలను వాటి నదుల తో జతపరచండి.

A హొగేనకెల్ 1 మాండోవి

B దూద్ సాగర్. 2 గోదావరీ.

C దువస్ దార్. 3 నర్మదా.

D సోమేశ్వర్. 4 కావేరి.

1 A — 4; B — 3; C — 1; D — 2 2 A — 4; B — 1; C — 3; D — 2

3. A — 4; B — 2; C — 3; D — 1 4. A — 3; B — 4; C — 1; D — 2

63) ఈ క్రింది వాటిలో జల విద్యుత్ ప్రాజెక్టులు ఏవీ ఉత్పత్తి చేసే సామర్థ్యం ఆధారంగా ఎక్కువ నుండి తక్కువ కు గుర్తించండి.

1. శ్రీశైలం, తెహ్రీ, కోయన, నాత్పా జాక్రీ 2. తెహ్రీ, కోయాన , శ్రీశైలం, నాథ్పా జాక్రి

3. తేహ్రీ, శ్రీశైలం, కొయన , నత్పా జక్రీ 4. టెహ్రీ , నాత్పా జాక్రే , కొయాన, శ్రీశైలం

64) ఈ క్రింద ఇచ్చిన నదులు వాటి ప్రవాహం ఆధారంగా ఎక్కువ నుండి తక్కువకు గుర్తించండి.

1.నర్మద, మహానది, కావేరి, కృష్ణ, తపతి 2.మహానది, తపతి, కావేరి, కృష్ణ, నర్మద

3.తపతి, కావేరి, మహనది, నర్మద, కృష్ణ 4.కృష్ణ, నర్మద, మహానది, కావేరి, తపతి

65) ఈ క్రింది వాటిలో సరైన దానిని గుర్తించండి?

A దేశం లో ఎత్తైన సరస్సు పాంగంగ్ సో B. అతిపెద్ద లాగూస్ పులికాట్.

C. కుంచికల్ జలపాతం తమిళ్ నాడు లో వుంది D. క్రేటర్ సరస్సు నాల్ సాగర్ మహరాష్ట్ర లో వుంది.

సరైన సమాధానాలు గుర్తించండి?

1 A & B. 2. A , C & D 3. B, C & D. 4. C & D

66) భారతదేశ తొలి జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం (NSU) ను 2018లో ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) లూధియానా (పంజాబ్) 2) గువహతి (అస్సాం) 3) కర్నాల్ (హర్యానా) 4) ఇంఫాల్ (మణిపూల్)

67). ఈ క్రింది వానిలో సరికాని ప్రకటనను గుర్తించండి?

1) వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కర్ణం మల్లీశ్వర 2000 సం॥లో సమ్మర్ ఒలంపిక్స్లో కాంస్య పతకాన్ని గెల్చుకుంది.

2) భారతదేశ చరిత్రలో సమ్మర్ ఒలంపిక్స్ లో పతకాన్ని గెల్చుకున్న తొలి భారతీయ మహిళ: కర్ణం మల్లీశ్వరి

3) 2000 సం॥లో సమ్మర్ ఒలంపిక్స్ ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ నగరంలో నిర్వహించారు.

4) 2021 జూన్లో ఢిల్లీ క్రీడా విశ్వవిద్యాలయం (094) తొలి వైస్ ఛాన్సెలర్ కర్ణం మల్లీశ్వరి బాధ్యతలు స్వీకరించింది.

68) ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియమైన నరేంద్ర మోదీ స్టేడియం (అహ్మదాబాద్ – గుజరాత్) పాత పేరు..?

1).తాల్కటోరా 2) ఫతేమైదాద్ 3) చెపాక్ 4) మొతేరా

69) ఈ క్రింది వానిలో సరికాని ప్రకటనను గుర్తించండి?

1) క్రికెట్లో లింగ సమానత్వం సాధించే లక్ష్యంతో పురుష క్రికెటర్లకు సమానంగా మహిళ క్రికెటర్లకు సమానమైన వేతనాలను న్యూజిలాండ్

దేశానికి చెందిన క్రికెట్ నియంత్రణ సంస్థ NZC (న్యూజిలాండ్ క్రికెట్) ప్రకటించింది.

2) 2022 జులై 5న న్యూజిలాండ్ క్రికెట్ (NZC), న్యూజిలాండ్ క్రికెట్ ప్లేయర్స్ అసోసియేషన్ (NZCPA) మరియు న్యూజిలాండ్ దేశానికి చెందిన 6 ప్రధానమైన అసోసియేషన్స్) మధ్య 5 సంవత్సరాల కాలానికిగాను ఒక చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది.

3) 2022 ఆగస్టు 1 నుండి అమలులోకి వచ్చిన ఈ ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ క్రికెట్తో పాటు దేశవాళీ క్రికెట్ ఆడే న్యూజిలాండ్ దేశ పురుష మరియు మహిళ క్రికెటర్స్ అందరికీ సమానమైన వేతనాలను చెల్లిస్తున్నారు(Same Pay for the Same Work on the Same Day)

4) న్యూజిలాండ్ జాతీయ మహిళల క్రికెట్ జట్టు Black Caps పేరుతో ప్రసిద్ధిగాంచింది.

70) ప్రస్తుతం సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి గా ఉజ్జల్ భుయస్ ను నియమించడం జరిగింది. అయితే ఇంతకుముందు ఈయన

1. తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయ మూర్తి
2. ఒరిస్సా హై కోర్టు ప్రధాన న్యాయ మూర్తి
3. ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు ప్రధాన న్యాయ మూర్తి
4. మధ్య ప్రదేశ్ హై కోర్టు ప్రధాన న్యాయ మూర్తి

71) ఎగుమతి సంసిద్ధత సూచీ 2022 లో తెలంగాణ స్థానం

1. 22　2.18　3.6　4.5

72) ఈ క్రింది ఇటీవల జరిగిన విషయాలను పరిగణించి, సరి ఐన సమాధానాలు ఎంచుకొనుము

1.ఇటీవల తెలంగాణ హై కోర్టు ప్రధాన న్యాయ మూర్తి గా జస్టిస్ అలోక్ ఆరాధే నియమితులయ్యారు.

2.జస్టిస్ అలోక్ ఆరాదే మధ్య ప్రదేశ్ కు చెందిన వ్యక్తి.

3.ఈయన జస్టిస్ ఉజ్జల్ భుయాస్ స్థానం లో నియమితులయ్యారు.

1.1,2 మాత్రమే　2.1,3 మాత్రమే　3.2,3 మాత్రమే　4.1,2,3

73) ఇటీవల తెలంగాణ రాష్ట్రము లో మొట్ట మొదటి సారిగా బ్లూ పింక్ పుట్ట గొడుగు కనిపించింది, అయితే ఇది ఎక్కడ జరిగింది.

1. కవ్వాల్ అభయారణ్యం
2. నల్లమల అడవులు
3. గోదావరి నదీ మైదాన ప్రాంతం
4. నెహ్రూ జులాజికల్ పార్క్

74) ఇటీవల మో జంగిల్ జామీ యోజన పేరుతో ఒక సంచలనాత్మక పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్రము

1. ఒరిస్సా　2.మధ్య ప్రదేశ్　3.అస్సాం　4.అరుణా చల ప్రదేశ్

75) రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అవకాశాలను కల్పించే లక్ష్యంతో 'ముఖ్యమంత్రి సిఖో కమావో యోజన' (నేర్చుకోండి మరియు సంపాదించండి పథకం) అనే కొత్త పథకానికి ఏ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

1. ఒరిస్సా　2.మధ్య ప్రదేశ్　3.మహా రాష్ట్ర　4. రాజస్థాన్

76) ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్ స్లాం పురుషుల విజేత 2023 ఎవరు

1. మైకేల్ జుషో　2. జకోవిచ్　3.రాఫెల్ నాదల్　4. రోజర్ ఫెదరర్

**77) 22,4,26,8,30,12,34,16,38, ?**

**1.20　2.24　3.34　4.42**

**78) 8000, 3000, 600 , 150, 50, ? , 25**

**1.50　2.25　3.12.5　4.37.5**

**79) 152, 148, 156, 152, ?**

**1.160　2.166　3.158　4.162**

**80) 36,34,30,28, 24, ?**

**1.25　2.20　3.22　4.21**

81) ఈ క్రింది వాటిలో సరైన అంశాలు గుర్తించండి ?

1) పరిటాల గ్రామ ప్రజలు నిజాంను ఎదిరించి స్వతంత్రం ఏర్పర్చుకున్నారు.

2) గుల్బర్గాలో 17 గ్రామాలు, ఔరంగబాద్ లో 19 గ్రామాలు, పర్బిణిలో 24 గ్రామాలు, ఉస్మానాబాద్ లో 65 గ్రామాలు స్వతంత్రం ఏర్పర్చుకున్నారు.

3) కమ్యూనిస్టులు, రజాకార్ల చర్యలకు వ్యతిరేకంగా HSC ఆధ్వర్యంలో ప్రజలు స్వతంత్రం ఏర్పర్చుకున్నారు.

4) పైవన్ని సరైనవి

82). హెడ్స్ ఒఫ్ అగ్రిమెంట్ కు సంబంధించి సరికాని అంశాలు ?

1) మీర్ లాయక్ అలీ VP మీనస్ ల మధ్య జరిగింది 2) 1948 జూస్ 15న ఈ ఒప్పంద పత్రం నిజాంకు అందించారు

3) ఈ ఒప్పందం ప్రకారం నిజాం ఫ్లెబిసైట్ నిర్వహించాడు

4) ఈ ఒప్పందం మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిషరించుకోవాలని తెలుపుతుంది

83). ప్రవచనం – 1: నిజాం కమ్యూనిస్టులపై 1948 మే 4 నిషేదం ఎత్తి వేశాడు

ప్రవచనం – 2: మిర్ లాయక్ అలీ చర్చలలో కమ్యూనిస్టు " ఆజాద్ హైదరాబాద్ " నినాదమును బలపరచినారు

1) ప్రవచనం – 1, 2లు సరైనవి 2) ప్రవచనం – 1 సరైనది, ప్రవచనం – 2 సరికానిది

3) ప్రవచనం – 1 సరికానిది, ప్రవచనం – 2 సరైనది 4) రెండు సరికానివి

84). ఈ క్రింది వాటిని జతపరచండి ?

| | | |
|---|---|---|
| 1) యథాతథ ఒప్పందం | ( ) | a) ప్రజాభిప్రాయ సేకరణ |
| 2) ఫెబ్లిసైట్ | ( ) | b) BT రణాదివే |
| 3) CPI ప్రధాన కార్యదర్శి | ( ) | c) 1947 నవంబర్ 29 |
| 4) పరకాల సంఘటన | ( ) | d) 1947 సెప్టెంబర్ 2 |

1) 1-a, 2-b, 3-c, 4-d 2) 1-c, 2-a, 3-b, 4-d 3) 1-d, 2-c, 3-b, 4-a 4) 1-b, 2-a, 3-c, 4-d

85). ఈ క్రింది వాటిలో సరికాని జత ఏమిటి ?

1) భద్రతామండలి అధ్యక్షుడు - అలెగ్జాండర్ కడోగాస్ 2) ఫ్రాన్స్ అధ్యక్షుడు - హ్యారిస్ ట్రూయస్

3) బ్రిటస్ ప్రధాని - లార్డ్ క్లెమెంట్ అట్లీ 4) బ్రిటస్ రాజు - VI జార్జీ

86). UNO భారత్ పై కేసు సంబంధించిన అంశాలు ?

1) హైదరాబాద్ సమస్యకు 1948 ఆగస్టు 9 UNO లో దృష్టికి తీసుకెళ్తునట్లు మిర్ లాయక్ అలీ హెచ్చరించాడు

2) 1948 ఆగస్టు 21న భారత్ పై హైదరాబాద్ కేసు నమోదు చేసింది

3) హైదరాబాద్ పిర్యాదును UNO లో కృశ్చిస్ ఆఫ్ హైదరాబాద్ పేరుతో స్వీకరించింది

4) 1948 సెప్టెంబర్ 17న కృశ్చిస్ ఆఫ్ హైదరాబాద్ భద్రతామండలి లో చర్చకు వస్తుంది అని UNO ప్రకటించాడు

87). ఈ క్రింది వాటిలో సరైనవి ?

1) నానజ్ అనే ప్రాంతం బార్సీ అనే భారత భూబాగానికి వెళ్ళే మార్గంలో కలదు

2) 1948 మే 5న నానజ్ వద్ద భారత – నిజాం సైన్యాలు కాల్పులు జరిగి 7 హైదరాబాద్ అధికారులు మరణించారు

3) భారత – నిజాం ఆర్మీ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి లార్డ్ మౌంట్ ప్రయత్నించాడు

4) మౌంట్ బాటస్ తన పత్రిక వ్యవహారాల కార్యదర్శి అలెస్ క్యాంప్ బెల్ ను హైదరాబాద్ కు పంపి రెండు ప్రభుత్వాల మధ్య శాంతికి ప్రయత్నించాడు

1) 1, 2 లు సరైనవి 2) 1, 2, 3, 4 లు సరైనవి 3) 1, 4లు మాత్రమే 4) 3, 4లు మాత్రమే


TSSC MBNR

88). మిర్ లాయక్ అలీ అలెస్ క్యాంప్ బెల్ మధ్య చర్చలలో సరైన అంశాలు ?

1) హైదరాబాద్ లో చట్ట బద్దం లేని సాయుధ దళాలు రద్దు చేయాలి

2) విదేశాలకు రాజకీయ దూతలను పంపకూడదు కానీ ఆర్థిక సంబంధాల కొరకు పంపవచ్చు

3) 1949 జనవరి 1 లోపు హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్ ఏర్పడాయి

4) మిర్ లాయక్ చర్చలలోని అంశాలను అంగీకరించాడు కానీ అమలు చేయలేదు

1) 1, 2, 3 లు సరైనవి 2) 2, 4 లు 3) 1, 4లు 4) 1, 2, 3, 4లు

89). షోయబుల్లాఖాన్ కి సంబంధించి సరికాని అంశం ?

1) 1920 అక్టోబర్ 12న జన్మించాడు 2) తండ్రి హబిబుల్లా ఒక పోలీసు అధికారి

3) షోయబుల్లాఖాన్ హైదరాబాద్ మొదటి పని చేసిన పత్రిక రయ్యత్ 4) హైదరాబాద్ భారత్ లో విలీనం కావాలని కృషి చేసిన జర్నలిస్టు

90). ఈ క్రింది వాటిలో సరికాని జత ?

1) 1947 నవంబర్ 15న షోయబుల్లాఖాన్ - ఇమ్రోజ్ పత్రిక స్థాపించాడు

2) ఇమ్రోజ్ పత్రిక - బూర్గుల రామకృష్ణారావు తో కలిసి స్థాపించాడు

3) రజాకార్ల దుశ్చర్యలను విమర్శిస్తున్నారని వ్యాసాలు - నేటి భావాలు

4) విలీనముకు అనుకూలంగా 7 ముస్లిం మతపెద్దలు నిజాంకు రాసిన లేఖను రయ్యత్ పత్రికలో ప్రచురించాడు

91) ఇస్లాం రాజ్యాన్ని దక్షిణ భారతదేశంలో వ్యాపింప చేసినవాడు?

1) కుతుబుద్దీన్ ఐబక్ 2) మహ్మద్ బీన్ తుగ్లక్ 3) అల్లావుద్దీన్ ఖిల్జీ 4) బాల్బన్

92) యాదవులు, కాకతీయులు, హోయసాలులు, పాండ్య లను ఓడించిన అల్లావుద్దీన్ సేనాని?

1) మాలిక్ కాఫర్ 2) టుగ్రిల్ ఖాన్ 3) ముబారక్ షా 4) గాజిమాలిక్

93). తుగ్లక్ రాజ్యస్థాపకుడు?

1) మాలిక్ కాఫర్ 2) మహమ్మద్ బీన్ తుగ్లక్ 3) గాజి మాలిక్ 4) టుగ్రిల్ ఖాన్

94). ఈ క్రింది వారిలో పిచ్చివాడుగా పేరొందినవాడు?

1) అల్లావుద్దీన్ ఖిల్జీ 2) జలాలుద్దీన్ ఖిల్జీ 3) మహమ్మద్ బీన్ తుగ్లక్ 4) ఫిరోజ్ షా తుగ్లక్

95) మహమ్మద్ బీన్ తుగ్లక్ రాజధానిని ఢిల్లీ నుంచి ఎక్కడికి మార్చెను?

1) ద్వార సముద్రం 2) బీదర్ 3) గుల్బర్గ 4) దేవగిరి

96) మహమ్మద్ బీన్ తుగ్లక్ రాజధానిని మార్చిన సం. ?

1) 1326 2) 1327 3) 1329 4) 1330

97) మహమ్మద్ బీన్ తుగ్లక్ కాలంలో దక్షిణ భారతదేశంలో స్థాపించబడిన రాజ్యాలు?

1) కాకతీయుల రాజ్యం, పాండ్యుల రాజ్యం 2) విజయనగర రాజ్యం, గోల్కొండ రాజ్యం

3) కాకతీయుల రాజ్యం, యాదవ రాజ్యం 4) విజయనగర రాజ్యం, బహుమనీ రాజ్యం

98) బానిసలను పోషించి, రాజ్యానికి భారాన్ని కలిగించిన సుల్తాన్?

1) మహమ్మద్ బీన్ తుగ్లక్ 2) గియాజుద్దీన్ తుగ్లక్ 3) ఫిరోజ్ షా తుగ్లక్ 4) నాసీరుద్దీన్ తుగ్లక్

99) జాగిర్దారీ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టినవాడు?

1) మహమ్మద్ బీన్ తుగ్లక్ 2) గియాజుద్దీన్ తుగ్లక్ 3) ఫిరోజ్ షా తుగ్లక్ 4) నాసీరుద్దీన్ తుగ్లక్

100) దివాన్ – ఇ – అరీజ్ అనగా?

1) సైనిక మంత్రి 2) ఆర్థిక మంత్రి 3) విదేశాంగ మంత్రి 4) రెవెన్యూ మంత్రి